పత్రికాప్రకటన కాకినాడ డిసెంబరు 14, 2019.

ప్రస్తుత రోజుల్లో విద్యుత్ వినియోగం బాగా పెరగడం వలన సహజవనరులు తగ్గడంతో విద్యుత్‌ను పొదుపు చేయవలసిన అవస్యకత ఎంతైనా వుందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టర్ కార్యాలయంలో పరివేక్షక ఇంజనీరు ఎపిఇపిడిసిఎస్ రాజమహేంద్రవరం సిహెచ్.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల ర్యాలీని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లా అంతట వారం రోజుల పాటు నిర్వహించనున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలు విపరీతంగా ఎ.సి, రిఫిజిరేటర్లు, విద్యుత్ లైట్లు వాడడం వలన భవిష్యత్ తరాలకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికంగా విద్యుత్ వాడకం జరుగుతుంటుందని ఈ వృధాని అరికట్టడం చాలా ముఖ్యమైన విషయమని కలక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక మహోద్యమంలా విద్యుత్ పొదుపును అమలు చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. విద్యుత్ పొదుపుగా వినియోగించడం వలన సహజ వనరులు ఎక్కువ కాలం ఉపయోగించుకోవడమే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. విద్యుత్ పొదుపులో భాగంగా జిల్లాలో అనేక పధకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 25.76లక్షల ఎల్.ఇ.డి బల్బుల పంపిణీ, 2,973 ఎనర్జీ ఎఫిషియెంట్ మోటర్స్ ను రైతులకు ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యుత్ వాడకంను తగ్గించే చర్యలో భాగంగా ముఖ్యంగా రైతులకు 3,940 సోలార్ కనక్షన్లు ఇవ్వనున్నట్లు కలక్టర్ తెలిపారు.

సూపరిండెంట్ ఇంజనీరు సిహెచ్.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అందరూ విద్యుత్ పొదుపు మహోత్సవంలో పాల్గొని విద్యుత్ ను ఆదా చేసుకొంటూ అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు. అదే విధంగా జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈ వారం రోజులు ప్రతి సబ్ డివిజన్ హెడ్ క్వాటర్స్ నందు విద్యుత్ పొదుపు - ప్రాముఖ్యత, విద్యుత్ పొదుపు యొక్క అవశ్యకత మరియు అధునాతన పద్దతులపై పాఠశాల విద్యార్ధులకు పెయింటింగ్, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు, విద్యుత్ పొదుపుపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు జానపద కళాకారుల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీన వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాఠశాల విద్యార్ధులకు బహుమతులు ప్రదానం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ, రాజమహేంద్రవరం, రామచంద్రపురం, అమలాపురం, జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎమ్.ఉదయ్ భాస్కర్, కె.తిలక్ కుమార్, బికె.నాయుడు, పి.సాల్మన్ రాజు, వై.డేవిడ్ మరియు సాలిపేట పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు, పిఆర్ బాలుర పాఠశాల స్కౌట్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)